# 24

# తీర్పుకు మరియు రక్షణకు దేవునికి స్తోత్రములు

## (యెషయా 25)

12వ అధ్యాయములో స్తోత్ర గీతము ప్రారంభమై దేవుడు తన రాజ్యమంతటిని తీర్పునకు లోనుచేస్తాడని తెల్పుచూ 10 మరియు 11వ అధ్యాయాల్లో కొనసాగుటను చూడగలము. అదే విధంగా 25వ అధ్యాయము కూడ ఒక సంగీతముగా పేర్కొనబడినది. దానిలో రెండు భాగాలు ఉన్నాయి. ఇది దేవుని ప్రజలకు వ్యతిరేకమైన వారిపై దేవుని యొక్క విజయాన్ని ప్రస్తావించడం, 24వ అధ్యాయములో పట్టణము నాశనం చేయబడడం గురించి ప్రకటించబడిన దానికి ఇది ప్రత్యుత్తరంగా ఉంది. John N. Oswalt యిలా అంటున్నాడు, "ఈ గీతము ఒక వ్యక్తిగత గీతంగా రూపొందుచున్నది, అనగా పాడినవాడు లేఖన భాగాల్లో బాగా లోతైన అనుభవముగలవాడుగా ఉన్నాడు. ఈ కీర్తనలోని అనేక భాగాలు ప్రవక్తకు సన్నిహితంగా కనిపించుచున్నవి."[1]

### గర్విష్ఠులను నెట్టివేసే దేవునికి స్తోత్రములు (25:1-5)

యెహోవా, నీవే నా దేవుడవు
నేను నిన్ను హెచ్చించెదను నీ నామమును స్తుతించెదను
నీవు అద్భుతములు చేసితివి, సత్యస్వభావము ననుసరించి
　నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి
నీవు పట్టణము దిబ్బగాను ప్రాకారముగల పట్టణము పాడుగాను
అన్యుల నగరి పట్టణముగా మరల ఉండకుండ నీవు చేసితివి
అది మరల ఎన్నడును కట్టబడకుండ చేసితివి.
భీకరుల ఊపిరి గోడకు తగిలిన గాలివానవలె ఉండగా నీవు బీదలకు శరణ్యముగా
　ఉంటివి.
దరిద్రులకు కలిగిన శ్రమలో వారికి శరణ్యముగాను
గాలివాన తగులకుండ ఆశ్రయముగాను వెట్ట తగులకుండ నీడగాను ఉంటివి.
కాబట్టి బలిష్ఠులైన జనులు నిన్ను ఘనపరచెదరు
భీకరజనముల పట్టణస్థులు నీకు భయపడుదురు
ఎండిన దేశములో ఎండ వేడిమి అణగిపోవునట్లు నీవు అన్యుల ఘోషను అణచివేసితివి
మేఘచ్ఛాయవలన ఎండ అణచివేయబడునట్లు
బలాత్కారుల జయకీర్తన అణచివేయబడును.

మొదటి వచనములో వ్యక్తిగత సన్నిహితంగా వాడబడిన స్తుతి పదాలు ఈ అధ్యాయ మొత్తానికి నాంది పలుకుతున్నాయి. "ఓ ప్రభువా! నీవే నా దేవుడవు." ఇదే భాష కీర్తనలో వాడబడినది:

యెహోవా, నీయందు నమ్మిక యుంచియున్నాను

– నీవే నా దేవుడవని నేను అనుకొనుచున్నాను (31:14).

"యెహోవా నా దేవా, నీవు మా యెడల జరిగించిన ఆశ్చర్యక్రియలును
మాయెడల నీకున్న తలంపులును బహు విస్తారములు.
వాటిని వివరించి చెప్పెదననుకొంటినా అవి లెక్కకు మించియున్నవి.
నీకు సాటియైనవాడొకడును లేడు" (40:5).

"నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము.
యెహోవా, నా దేవా నీవు అధిక ఘనతవహించినవాడవు
నీవు మహాత్మ్యమును ప్రభావమును ధరించియున్నావు (104:1).

H. C. Leupold ఉద్దేశం ప్రకారం, ఈ మాట అంతటికి కథానాయకి ఇశ్రాయేలు అయ్యున్నది.[2] ప్రవక్త దేవునికి స్తోత్రము చెల్లించవలసినదిగా ప్రజలను నడిపిస్తున్నాడు, "నీవు అద్భుతము చేసితివి, సత్యస్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి" (1 వచనం). 9:6లో "ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త" అని మెస్సీయ్యను గురించిన వివరణ లో "అద్భుతము" మరియు "ప్రణాళిక" పదాలు కూడ ఒకే మూల పదమునుండి వచ్చింది. దేవుని యొక్క ప్రణాళికను సంపూర్ణం చేయుటలో ఆయన నమ్మకత్వం వెల్లడవుతుంది.

దేవుడు న్యాయాధిపతి కాబట్టి యెషయా యిలా అంటున్నాడు, "అన్యుల నగరి పట్టణముగా మరల ఉండకుండ నీవు చేసితివి" (2 వచనం). నీనెవె, బబులోను, పర్సిపోలిస్ మరియు రోము అనే గొప్ప స్థలాలు గురించి ఆలోచించండి. ఇవి అన్నియు ఆ దినములలో ఎంతో అద్భుతమైనవి. అవి ప్రజల యొక్క గర్వాన్ని ఘనతను చాటిచెప్పెడినవి. అయితే అవి శిథిలాలుగా మారిపోయినవి.

దేవుని యొక్క శక్తిని ఆయన కార్య నిర్వాహకత్వాన్ని మరియు ఆయన తీర్పు విధులను గమనించినట్లయితే ఎంతో ఆశ్చర్యము గౌరవము కల్గుచున్నది (3 వచనం). అదే సమయంలో "నిస్సహాయులకును" మరియు "అక్కరలో ఉన్నవారికిని" దేవుడు తన యొక్క కరుణను ఎంతో విస్తారంగా అనుగ్రహించుచున్నాడు (4, 5 వచనాలు). దేవుని ప్రజలు కూడ నిరుత్సాహములో ఉన్నవారిని కరుణించి వారికి చేయూతనీయ్యవలెను.[3]

## నీతిమంతులను ఓదార్చు దేవునికి స్తోత్రములు (25:6-12)

### ప్రభువు యొక్క విందు (6-8 వచనాలు)

ఈ పర్వతముమీద సైన్యములకధిపతియగు యెహోవా సమస్తజనముల నిమిత్తము
క్రొవ్వినవాటితో విందు చేయును
మడ్డిమీదనున్న ద్రాక్షారసముతో విందుచేయును
మూలుగుగల క్రొవ్వినవాటితో విందుచేయును
మడ్డిమీది నిర్మలమైన ద్రాక్షారసముతో విందుచేయును.
సమస్తజనముల ముఖములను కప్పుచున్న ముసుకును
సమస్త జనములమీద పరచబడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును
మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మ్రింగి వేయును
ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్ప బిందువులను తుడిచివేయును

భూమిమీదనుండి తన జనులనిందను తీసివేయును
ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు. ప్రభువు తన ప్రజలకు అందించే విందు ఎలాంటిదంటే ఒక రాజు తన నమ్మకమైన ప్రజలకిచ్చే పసందైన విందు (6 వచనం; చూడు 1 రాజులు 1:9, 19, 25). పూర్వ కాలంలో సామాన్య ప్రజలకు దొరికే ఆహారం "వారికిష్టమైన మంచి మాంసపు ముక్కలు, రుచిగల క్రొవ్వు పదార్థాలు" కానేకాదు. కొన్ని కొన్ని ప్రాముఖ్యమైన రోజుల్లో మాత్రమే మాంసాహారం లభిస్తుంది.

7వ వచనంలోని "కప్పుచున్న ముసుకు" అనే పదము దుఃఖానికి సూచనగాయున్నది. ఈ పరిస్థితులన్ని పూర్తిగా తొలగింపబడతాయి. "మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మ్రింగివేయును" (8 వచనం). మనకు క్రీస్తులో క్రీస్తు ద్వారా ఉన్న దృక్పథములాంటిది లేనేలేదు "మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమోతి 1:10బి). కొరింథీయులకు వ్రాసేటప్పుడు పౌలు యిదే మాటలు బాగా ఆలోచించి యుండవచ్చు "ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, - విజయమందు మరణము మ్రింగివేయబడెను" (1 కొరింథీయులకు 15:54).

దీనికితోడుగా యెషయా యిలా అంటున్నాడు, "దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్ప బిందువును తుడిచి వేయును." పత్మాసు ద్వీపంలో యోహానుకు "యేసు" అనుగ్రహించిన ప్రత్యక్షం ద్వారా అనుగ్రహింపబడిన ఈ మాటలు విమోచింపబడి పరలోకంలోవున్న పరిశుద్ధులకు కూడ ఇది వర్తించే వాస్తవమని ఈ మాటలు వివరిస్తున్నాయి:

> ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై, జీవజలముల బుగ్గలయొద్దకు వారిని నడిపించును, దేవుడే వారి కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచివేయును" (ప్రకటన 7:17).

> ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21:4).

"యెహోవా సెలవిచ్చియున్నాడు" అంటూ ఆఖరిగా యెషయా స్పష్టంచేస్తున్నాడు. ఈ విధానమైన పదజాలాన్ని పద సముదాయాన్ని యెషయా తన ప్రవచనంలో దాదాపు పదిసార్లు వాడినాడు. ఈ వాగ్దానం ప్రత్యక్షంగా దేవునినుండి వచ్చిందన్న నిశ్చయత యివ్వబడియున్నది; దాని నెరవేర్పుకూడ తప్పక జరిగిపోతుందన్న నిశ్చయతకూడ అనుగ్రహింపబడినది. క్రైస్తవులు కూడ ఆత్మీయ ఇశ్రాయేలువలె, పునరుత్థానం ద్వారా వారి దేహముల విమోచన కోరుకోవాలి. యెషయా కాలంనాటి స్త్రీ పురుషులు దేవుని వాగ్దానాలను విశ్వాసులు నమ్మకస్థులు సొంతం చేసుకున్నట్లు మనం కూడ ఈ రోజుల్లో పొందవలసియున్నది.

**రక్షణలోని ఆనందం మరియు గర్విష్ఠుల నాశనము (9-12 వచనాలు)**

ప్రభువు కొరకు ఎదురుచూచువారికి ఎంత గొప్ప ఆనందోత్సాహాలు ఎలావుంటాయో, దుష్టులు గర్విష్ఠుల నాశనం ఎంత భయంకరంగా ఉంటుందో వివరించే కీర్తనలతో యెషయా

ముగిస్తున్నాడు. దీన్ని వివరించడంలో అతడు దేవుని ప్రజలకు శత్రువైన మోయాబు యొక్క వినాశనం గూర్చి ఉదహరిస్తున్నాడు:

> ఆ దినమున జనులీలాగు నందురు
> –ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు
> మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే
> ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతము.
> యెహోవా హస్తము ఈ పర్వతముమీద నిలుచును
> పెంటకుప్పలో వరిగడ్డి త్రొక్కబడునట్లు
> మోయాబీయులు తమ చోటనే త్రొక్కబడుదురు.
> ఈతగాండ్రు ఈదుటకు తన చేతులను చాపునట్లు
> వారు దాని మధ్యను తమ చేతులను చాపుదురు
> వారెన్ని తంత్రములు పన్నినను యెహోవా వారి గర్వమును అణచివేయును.
> మోయాబూ, నీ ప్రాకారముల పొడవైన కోటలను ఆయన క్రుంగగొట్టును
> వాటిని నేలకు అణగద్రొక్కి ధూళిపాలుచేయును.

"ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు" (9 వచనం) అని యెషయా స్థిరపరచాడు. దేవుని కొరకు "కనిపెట్టుకొనుట" అనునది పాత నిబంధనలో పూర్తి విశ్వాసము అను ప్రాముఖ్యమైన లక్షణాన్ని ప్రస్తుతం స్పష్టం చేస్తుంది.[4] "ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతము," అంటూ ప్రజలకు సూచనలు యివ్వబడినవి. క్రైస్తవులు కూడ సంతోషించి ఆనందించవలసిందిగా కోరబడినారు. ఎందుకనగా, "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది, ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది; గనుక ..." (ప్రకటన 19:7).

10 నుండి 12 వచనాల్లో మోయాబు యొక్క పతనాన్ని గురించి వివరించబడింది. Homer Hailey గారు యిలా ప్రస్తావిస్తున్నారు, "మోయాబు దాని గర్వానికి, తలబిరుసుతనానికి ప్రతీకగా ఉన్నది, సీయోను కొండమీద[5] ఏ ఒక్కరు రక్షణలో పాల్గొనకముందే అది సర్వ నాశనం చేయబడుతుంది." మోయాబు మీదకు వచ్చే తీర్పు గురించి 15 మరియు 16 అధ్యాయాలలో పరిచయం చేయబడింది. యెషయా ఈ వచనాల్లో తారతమ్యం ఎందుకు చూపించాడు అని ఎవరైనా ప్రశ్నించవచ్చు: దీనికి జవాబేమనగా, మోయాబు ఇశ్రాయేలుకు నిత్యం ఒక శత్రువుగా నిలిచియున్నది కాబట్టి. ఇటువంటి బద్ధశత్రువుకు దేవుడు ఎలాంటి శాస్తి చేస్తాడో అన్న సంగతి తెల్పడానికి అవి ప్రస్తావించబడ్డాయి.

---

సూచనలు

[1]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 459. [2]H. C. Leupold, *Exposition of Isaiah,* vol. 1 (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 393. [3]మత్తయి 25:31–40; యాకోబు 1:27; 2:1–4, 15, 16. [4]26:8; 33:2; ఆదికాండము 49:18; కీర్తనలు 25:3, 5; 39:7 చూడు. [5]Homer Hailey, *A Commentary on Isaiah* (Grand Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 208.

## ❖❖❖ ఈయనే మా దేవుడు ❖❖❖
## (25 అధ్యాయం)

ఇక్కడ అందించబడిన కృతజ్ఞతా వాక్య భాగంలో మనం దేవుని యొక్క మంచితనాన్ని గురించి ఆయనను ఆరాధించి ఆనందోత్సాహాలతో లేవనెత్తబడ్డాం. ఇంతకు ముందున్న ప్రవచనంలో దేవుని కోపాగ్ని తీర్పు గురించి యున్నది. ఈ అధ్యాయం దేవుని కృపను గురించి మనకు సమృద్ధిగా అనుగ్రహించడాన్ని గురించి తెలియపర్చబడింది. దేవుడు తన కోపాగ్నిని పాపి పై కుమ్మరించకముందు, ఆయన రక్షణ మార్గాన్ని తెలియజేస్తాడు. ఆయన పాపం ద్వారా వచ్చే శిక్షను బాగా వివరించిన పిదప, ఆయన మనలను గురించి ఎలా శ్రద్ధవహిస్తున్నాడో అనే విషయాన్ని మరలా క్రొత్తగా గుర్తు చేస్తున్నాడు.

దేవుడెవరు, ఆయన తన ప్రజలకు చేసిందేమిటి?

*ఆయన తుఫానునందు ఒక ఆశ్రయము.* ఇక్కడ వాక్యమేమని తెలుపుచున్నదంటే, "నీవు బీదలకు శరణ్యముగా ఉంటివి. దరిద్రులకు కలిగిన శ్రమలో వారికి శరణ్యముగాను, గాలివాన తగులకుండ ఆశ్రయముగాను వెట్ట తగులకుండ నీడగాను ఉంటివి" (3 వచనం). ఇక్కడ అలంకార ప్రాయంగా ఉపయోగించబడిన భాష ఎంతో వివరణాత్మకంగా, అధికారయుతంగా ఆదరణ ఆనందోత్సాహాలతో కూడుకొనియున్నది. కష్టాల్లోవున్నవారిని దేవుడు తన హస్తాల్లో నిండార కౌగలించుకొని, చేర్చుకొని ఆదరిస్తుంటాడు. ఆయన సర్వశక్తితోవారిని కాపాడి సంరక్షిస్తాడు. విశ్వాసి చుట్టుముట్టిన యిహలోక తుఫానుల నుండి దేవుడు రక్షిస్తాడు. ఆయన తన అరచేతిలో విశ్వాసిని ఉంచుకొని కాపాడుతాడు. ఆయనయందు విశ్వాసముంచిన సేవకుణ్ణి సైతానుడు చుట్టుముట్టినప్పుడు, అతని చుట్టు తన రక్షణ కవచాన్ని ధరింపజేసి సంరక్షిస్తాడు. అతని చుట్టు రక్షణార్థమైన గోడలను నిర్మించి సైతాను ప్రవేశించకుండ చేస్తాడు. యిరువైపుల నీటి గోడలను అతనికి నిలిపి అతనికి దారిని సరాళం చేస్తాడు.

ఇంకా రచయిత యిలా అంటున్నాడు, "ఎండిన దేశములో ఎండ వేడిమి అణగిపోవునట్లు నీవు అన్యుల ఘోషను అణచివేసితివి. మేఘచ్ఛాయవలన ఎండ అణచివేయబడునట్లు బలాత్కారుల జయకీర్తన అణచివేయబడును" (5 వచనం). కరువు తాండవించినప్పుడు భూమి నీరులేక నెఱలుబారి ఎండవేడిమికి గట్టిపడి సందర్భంలో, తిరుగుబాటు చేసే వ్యక్తికి దేవుడు తీర్పునిస్తాడు. దేవుడు దుష్టుల నోళ్ళు మూయించి నీతిమంతులను కాపాడుతాడు. ఆయన కారుమేఘాలను తన పరలోకపు నీడతో యిట్టే పారద్రోలతాడు.

*ఇంకా చెప్పాలంటే, దేవుడు దుఃఖించువారిని ఆదరించువాడు.* ఈ సందర్భంగా వివరించాలంటే ఆయన నిరుత్సాహ సన్నాహాలతో ఉన్నవారిని, అనేక కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొని వారి కష్టాల్లో సైతం వారికి విందు సిద్ధం చేస్తాడు. ఎంతమంది సిగ్గుపర్చబడి, అనేక శోధనల ద్వారా శ్రమలద్వారా కృంగతీయబడియున్నారో వారిని లేవదీసి మంచి ఈవులతో నింపుతాడు. వారి యెడల ఆయన ఎంత శ్రద్ధవహిస్తున్నాడంటే దుఃఖానికి బదులు సంతోషాన్ని ఆయనవారికి కలిగిస్తాడు. "మరెన్నడును ఉండకుండ మరణమును

ఆయన మ్రింగివేయును. ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్పబిందువులను తుడిచి వేయును. భూమిమీదనుండి తన జనులనిందను తీసివేయును. ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు" (8 వచనం). వారి దుఃఖానికి బదులు సంతోషం కలిగిస్తాడు. వారి భారాలు తొలగించి ఆనందంతో వారిని నింపుతాడు. సిగ్గు అవమానాలతో ఆయన గౌరవమర్యాదలను నింపుతాడు.

*ఇంకా ముందుకు, గమనించినట్లయితే ఆయన నశించిపోయే వారికి రక్షకుడైయున్నాడు.* దేవుని యొక్క శక్తిని, మంచితనాన్ని నమ్మకత్వమును ఆయన ప్రజల్లో గమనించినప్పుడు ఎంతో ఆశ్చర్యంతో, కృతజ్ఞతతో కేకలు వేస్తారు. "ఆ దినమున జనులీలాగు నందురు – ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతము" (9 వచనం). దేవుడెల్లప్పుడు మన ఆత్మలకు రక్షకునిగా నిలిచియుంటాడు.

ఈ స్తుతి కీర్తన దాంట్లో, మెస్సీయను గురించిన ప్రవచనం యిమిడి యుంటుంది. అది "ఆ దినము" గురించి మాట్లాడుతుంది. ఎవరైతే దేవునియందు నమ్మికయుంచుతారో ఆయన యొక్క మంచితనములోవున్న నిశ్చయత ఆ ప్రవచనంలో అంతర్లీనమైయుంటుంది.

దేవుడెవరు, ఆయన తన ప్రజలకు ఏవిధంగా అనుగ్రహిస్తుంటాడు. ఆయన తుఫాను సమయంలో ఆశ్రయమైయున్నాడు. దుఃఖించేవారికి, భారములతో ఉన్నవారికి ఆదరణ కర్తయైయున్నాడు. తప్పిపోయినవారికి రక్షకుడైయున్నాడు. ఔను ఆయన మన దేవుడైయున్నాడు సుమా! "మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే; ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతుము."